

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 236 బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




# జూడాల సమ్మె విరమణ

- రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- జూడాల సమ్మెపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ
- సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన జూడాల సంఘం
- తమ డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థన
- సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన జూడాల సంఘం

**అమరావతి**

జూనియర్ డాక్టర్ల సమ్మెపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సమ్మె విరమిస్తున్నట్లు ఏపీ జూడాల సంఘం ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టుకు నివేదించింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని జూడాల సంఘం అభ్యర్థించింది. దీంతో రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు జూడాల సంఘం నివేదించింది. స్టయిపెండ్‌ను 30 శాతం పెంపు.
ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచకూడదు. వైద్యశాఖలో - మిగతా3లో

## ‘అఖండ గోదావరి’ పేరుతో

# పుష్కరాలు



- నిర్వహణ ఏర్పాట్లపై సీఎం సమీక్ష
- గోదావరి పుష్కరాల నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.4,026 కోట్లతో 4,932 పనులు చేస్తున్నామన్న సీఎం
- 8 నుంచి 10 కోట్ల మంది భక్తులకు భారీ ఏర్పాట్లు.. ఏఐతో రద్దీ నియంత్రణ

**అమరావతి**

వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలను రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మికత, సంస్కృతి, పర్యాటకాన్ని మేళవిస్తూ ప్రపంచస్థాయి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భక్తులకు పవిత్రత, పారిశుద్ధ్యం, భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు ‘అఖండ గోదావరి’ పేరుతో పుష్కరాల - మిగతా3లో



## ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

- ‘దేశీయ సంస్థలకే డీఆర్‌డీఓ క్షిపణి టెక్నాలజీ’
- రాజ్‌నాథ్ సింగ్ కీలక నిర్ణయం
- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం



## కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

- మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ
- కులగణనపై ప్రధాని మోదీకి ఖర్గే, రాహుల్ సంయుక్త లేఖ
- కులగణనలో తెలంగాణ, బిహార్ పద్ధతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- రెండు రాష్ట్రాల్లో కులగణనలో అనుసరించిన విధానం స్పష్టంగా ఉందన్న ఖర్గే, రాహుల్



## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

- ప్రతి భారతీయుడు గర్వపడాలి: ప్రధాని మోదీ.. 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

## గ్రేట్ గ్రీన్ వాల్‌లో

# తాటి వనాలు

- 55 లక్షల గింజలు నాటడమే లక్ష్యం
- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- 5,499 హెక్టార్లలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యమన్న డిప్యూటీ సీఎం పవన్
- ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయి



**అమరావతి**

సుదీర్ఘ తీర ప్రాంతాలకు సహజ రక్షణ కవచం కోసం చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో భాగంగా తాటి వనాలు పెంచే ప్రక్రియ మొదలైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో 55 లక్షల తాటి గింజలను నాటుతున్నట్లు చెప్పారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో లక్షా 65 వేల తాటి గింజలు నాటినట్లు తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు పని చేస్తాయని అన్నారు. తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉంచడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుందని వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ - మిగతా3లో



## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

- ఎస్ఐఆర్ నిర్వహించడానికి ధైర్యం, ఓటర్ల సహకారం అవసరం
- ఈసీఐ జ్ఞానేశ్ కుమార్
- ఎస్ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఈసీకి ధైర్యం ఉండాలని వెల్లడి
- అందుకు ప్రజల నుంచి సహకారం కూడా అవసరమని అభిప్రాయం
- ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది

## క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఏపీ

- ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది: నారా లోకేశ్
- సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన లోకేశ్
- పెట్టుబడులతో ఏపీకి వచ్చే వారికి సింగిల్ విండోలో అనుమతులు ఇస్తామని భరోసా
- 1,325 మెగావాట్ల సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు లోకేశ్ శంకుస్థాపన




**అమరావతి**

క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెరలో 1,325 మెగావాట్ల సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం సుజ్లాన్ ఎస్?-144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్?ను ప్రారంభించారు. రూ. 10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. క్లీన్ ఎనర్జీలో 2019 - 24 మధ్యలో కేవలం 6 మెగావాట్ల సామర్థ్యమే అదనంగా ఏర్పాటు చేస్తే చంద్రబాబు నాయకత్వంలో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఏడాదిలోనే 4.2 గిగావాట్ల - మిగతా3లో

# ‘అఖండ గోదావరి’ పేరుతో పుష్కరాలు

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణపై కూడా పరిశీలన చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. రోజుకు దాదాపు కోటి మంది పుణ్యస్నానాలు చేసే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త ఘాట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

440 ఘాట్లు భారీ పనుల ముమ్మరం: పుష్కరాల కోసం మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే రూ.899 కోట్లను విడుదల చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు, పోలవరం జిల్లాల్లో రోడ్లు, ఘాట్లు, తాగునీటి వసతులు, విద్యుత్, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 259 ఘాట్లను ఆధునీకరించడంతో పాటు 181 కొత్త ఘాట్లను నిర్మించి మొత్తం 440 ఘాట్లు సిద్ధం చేస్తున్నారు. పట్టణాభివృద్ధి, ఆర్అండ్‌బీ, జల వనరులు, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నట్లు చెప్పారు. అదనపు నిధుల సమీకరణతో పాటు కేంద్ర సాయం పొందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

ఏఐతో భద్రత – డ్రోన్ల పర్యవేక్షణ: ఈసారి పుష్కరాల్లో సాంకేతికతకు పెద్దపీట వేయనున్నారు. రద్దీ నియంత్రణ కోసం ఏఐ ఆధారిత క్రౌడ్ అనలిటిక్స్, సీసీటీవీ ఎంట్రీ–ఎగ్జిట్ మానిటరింగ్, డ్రోన్ సర్వైలెన్స్, క్యూ ఆర్ ఆధారిత వాహన గుర్తింపు వ్యవస్థలను వినియోగించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేలా ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**పుణ్యక్షేత్రాలకు టూరిజం సర్క్యూట్:**

గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ దేవాలయాలను కలుపుతూ ప్రత్యేక టెంపుల్ టూరిజం సర్క్యూట్ రూపొందించనున్నారు. పిఠాపురం శక్తిపీఠం, నాలుగు పంచారామ క్షేత్రాలు, అన్నవరం, ద్వారకా తిరుమల, వాడపల్లి, అంతర్వేది వంటి పుణ్యక్షేత్రాలను ఒకే పర్యాటక మార్గంలో



అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. భక్తులకు ఆధ్యాత్మిక ప్రదేశాలతో పాటు పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పించేందుకు హోమ్‌స్టేలను ప్రోత్సహించాలని, కొత్త హోటళ్లకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని చెప్పారు.

రాజమహేంద్రవరంలో భారీ కార్యక్రమాల నిర్వహణకు కన్వేషన్ సెంటర్ నిర్మించాలని సీఎం సూచించారు. దేశ, విదేశాల్లోని ప్రముఖులను పుష్కరాలకు ఆహ్వానించి రాష్ట్ర ప్రత్యేకత, ప్రతిష్టను ప్రపంచానికి చాటాలని చెప్పారు. పుష్కర ఘాట్లను కలిపే రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల్లో రోడ్లపై ఒక్క గుంత కూడా కనిపించకూడదని సీఎం స్పష్టం చేశారు.

**పవిత్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి:**

గోదావరిలో ఒక్క చుక్క మురుగునీరు కూడా కలవకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పుష్కరాల పవిత్రత, పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులకు రవాణా, వసతి, తాగునీరు, వైద్యం, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సమగ్రంగా అందేలా ప్రణాళిక చేయాలని సూచించారు.

**వైద్యం, రవాణాకు సమగ్ర ప్రణాళిక:**

భక్తుల కోసం 30 తాత్కాలిక ఫీల్డ్ ఆస్పత్రులు, మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు, ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. నదిలో భద్రత కోసం 2,697 రెస్క్యూ బోట్లు, 8,955 మంది శిక్షణ పొందిన ఈతగాళ్లు అందుబాటులో ఉంటారు. పుష్కరాలను గ్రీన్ అండ్ క్లీన్ ఈవెంట్?గా నిర్వహించేందుకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులు నడపడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరించనున్నారు.

గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు అనేక ఉపనదులు, వాగులు, ఏరులు కలుస్తున్న నేపథ్యంలో ‘అఖండ గోదావరి’ పేరుతో పుష్కరాలను నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మికత, పర్యాటకం, సంస్కృతి అన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలను పుష్కరాల నిర్వహణలో భాగస్వాములను చేసి ఈ వేడుకను రాష్ట్రానికి ఒక గ్లోబల్ స్పిరిట్యువల్ అండ్ కల్చరల్ షోకేస్?గా నిలపాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# కూటమిలో ఎవరి బలం ఎంత

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమిలో ఏ పార్టీ బలంగా ఉన్నాయంటే అన్నీ వేళ్లూ టీడీపీ వైపు చూపుతాయి. టీడీపీకి నాలుగు దశాబ్దాల చరిత్ర ఉంది. క్షేత్ర స్థాయిలో బలం ఉంది. తెలుగుదేశం పార్టీకి ఒకే ఒక మైనస్ సొంతంగా పోటీ చేసి ఎప్పుడూ గెలవకపోవడమే. అదే పొత్తులతో ఇప్పటి వరకూ చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. కానీ సీట్ల పంపకాల విషయంలో మాత్రం ఖచ్చితంగా టీడీపీదే పై చేయిగా ఉంటుంది. ఎందుకంటే బలం, బలగం అధికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ రాజీ పడే అవకాశముండదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించే అవకాశం లేదు. ఎన్నాళ్ల నుంచో కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అన్న ధోరణిలో ఉన్నారు. అందులోనూ టీడీపీకి అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వం ఉంది. ఓడిపోయినా.. గెలిచి సత్తా చూపించిన చరిత్ర ఆ పార్టీది. అలాగే ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ఎప్పుడూ టీడీపీ రాష్ట్రంలో ఏ స్థానాల్లోనైనా రాజీ పడలేదు. ఎమ్మెల్సీ స్థానాలను కూడా తమ సంఖ్యకు అనుగుణంగా సాధించుకుంది. గత ఎన్నికల్లో 130కి పైగా స్థానాలను సాధించిన ఆ పార్టీకి ఎక్కువ స్థానాలను ఆశించడంలో తప్పులేదు. అలాగే కూటమిలోని విపక్షాలు అత్యాశకు పోవడం కూడా మంచిది కాదు. ఎందుకంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు క్యాడర్ తో పాటు పార్టీని బలోపేతం చేసేవి కావడంతో ఖచ్చితంగా ఈ ఎన్నికలను సైకిల్ పార్టీ సవాల్ గా తీసుకుంటుంది. గత వైసీపీ పాలనలో పోటీ చేసి ఒక్క స్థానంలో గెలవలేదన్న కసి టీడీపీ నేతల్లోనూ, కార్యకర్తల్లోనూ కనిపిస్తుంది. ఆ అవకాశాన్ని ఇప్పుడు వదులుకోలేరు. చంద్రబాబు కూడా అందుకు అంగీకరించే అవకాశాలుండవు.బలమైన పార్టీ కావడంతో... ఏ పక్షమైనా తమ బలాన్ని బట్టి ముందుకు వెళితే ప్రత్యర్థి పార్టీని కట్టడి చేయవచ్చు. 175 నియోజకవర్గాల్లో బలంగా ఉన్న టీడీపీకి, మిగిలిన రెండు పార్టీలకు చాలా



వ్యత్యాసం ఉంది. అవి కేవలం కొన్ని నియోజకవర్గాలు, కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయి. అందుకే ఇచ్చింది తీసుకోవడం మినహా మరో దారి కూటమిలోని మిగిలిన పార్టీలకు ఉండదు. అలాగని కూటమి నుంచి విడిపోతే రాజకీయ నష్టం కేవలం టీడీపీకే మాత్రం జరగదు. మిగిలిన జనసేన, బీజేపీలకు కూడా జరుగుతుంది. ఆ సంగతి చంద్రబాబుకు కూడా తెలియంది కాదు. అందులోనూ సరైన నాయకత్వం లేనప్పుడు మేయర్, ఛైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే టీడీపీకి తప్ప మిగిలిన రెండు పార్టీలకు సరైన నాయకత్వం లేదు. నిలబడి.. పోటీ చేసే నాయకుడు ఎవరు? అన్న ప్రశ్నకు వారి నుంచి సమాధానం రాదు. అదే టీడీపీకి బలమైన నాయకులు ప్రతి నియోజకవర్గంలో ఉన్నారు. అదే తేడా. అందుకే కుదరదు అంటూ బాబు కూటమిలోని మిగిలిన పార్టీల ప్రతిపాదనలను కొట్టిపారేసే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండి పెద్ద తప్పు చేస్తున్నారు. వచ్చిన అంది వచ్చిన అవకాశాన్ని కూడా మిస్ చేసుకుంటు న్నారు. బయట మీడియా సమావేశాలు పెట్టినంత మాత్రాన ఒరిగేదేంటి? అదే అసెంబ్లీలో రెండు నిమిషాలు మాట్లాడి వాకౌట్ చేసి బయటకు వస్తే ఎంతో కొంత రాజకీయ ప్రయోజనం లభించవచ్చు. అదే సమయంలో జగన్ ను వ్యక్తిగతంగా ఎవరైనా అధికార పార్టీ సభ్యులు దూషిస్తే ఆ సాకు చూపించి బహిష్కరించవచ్చు. సమయం ఇవ్వరంటూ ముందుగానే తనకు తానే నిర్ణయించుకుని అసెంబ్లి సమావేశాలను పూర్తిగా బహిష్కరించం కూడకా సక్రమం కాదు. గెలిచి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరిం చాల్సిన జగన్ కుంటిసాకులు చెబుతు తప్పించుకుంటున్నారన్న విమర్శలకు ఆయన సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంది. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే వస్తామని కండిషన్ పెట్టడం కూడా ఎవరూ హర్షించరు. శాసనసభ నియమ నిబంధనల మేరకే ప్రతిపక్ష హోదా ఇస్తారు. దీంతోపాటు తనకు సమయం ఇవ్వరని ముందునుంచే జగన్ వాదించి సభకు దూరంగా ఉండటం కూడా సరికాదు. అసెంబ్లీకి తనతో పాటు పది మంది ఎమ్మెల్యేలతో వస్తే సమయం ఇచ్చేది లేనిదీ తెలిసేది. సభకు



హాజరై అప్పుడు సమయం ఇవ్వకుంటే నేరుగా అప్పుడే తనకు సభలో మాట్లాడేందుకు సమయం ఇవ్వకపోవడం వల్లనే సభకు రాలేకపోతున్నానని చెప్పుకునే వీలుంటుంది. అంతే తప్ప అసలు సభలో అడుగు పెట్టకుండానే, తనకు సమయం ఇవ్వరని జగన్ చెప్పడాన్ని కూడా ఎవరూ స్వాగతించారు. తాము 2024 ఎన్నికల్లో గెలిచి సభకు వెళ్లలేకపోతున్నామన్న బాధ వైసీపీ ఎమ్మెల్యేల్లోనూ కనపడుతుంది. చంద్రబాబు తాను సభకు హాజరు కాకపోయినా... పోనీ తాను సభకు హాజరు కాకపోతే పోనీ. మిగిలిన పది మంది ఎమ్మెల్యేలన పంపి అసెంబ్లీలో కొంత వాదన చేసి బయటకు వచ్చే వీలుంది. ఆ అవకాశాన్ని కూడా జగన్ చేజేతలా వదులుకుంటున్నారు. తనతో పాటు తన పార్టీ ఎమ్మెల్యేలు కూడా సభకు వెళ్లకూడదని గిరి గీయడం అంటే శాసించడమేనన్న వాదనకు మరింత బలం చేకూరుతుంది. జగన్ శాసనసభకు గైర్హాజరు అతి పెద్ద తప్పిదమని (బ్లండర్ మిస్టేక్) అధికార కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా, తప్పులను వివరించలేక జగన్ అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీ అంశాలపై సభలో సమాధానం చెప్పకుండా పారిపోతున్నారని అధికార పక్షం విమర్శిస్తోంది. ప్రజల తరఫున నిలదీయాల్సిన అసెంబ్లీ వేదికను వైఎస్సార్సీపీ బహిష్కరించడం రాజకీయంగా నష్టదాయకమని విశ్లేషకులు భావిస్తున్నారు.అసెంబ్లీకి వైఎస్ జగన్ ఎందుకు దూరంగా ఉంటున్నారనే ప్రశ్నకు బహుశా ఆయన వద్దనే సమాధానం ఉండి ఉండకపోవచ్చు.రాజకీయంగా నష్టదాయకమని విశ్లేషకులు భావిస్తున్నారు.అసెంబ్లీకి వైఎస్ జగన్ ఎందుకు దూరంగా ఉంటున్నారనే ప్రశ్నకు బహుశా ఆయన వద్దనే సమాధానం ఉండి ఉండకపోవచ్చు.

## క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

సామర్థ్యంతో కూడిన పరిశ్రమలను నెలకొల్పామని లోకేశ్? తెలిపారు. ఈ సంఖ్యను రెట్టింపు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్న లోకేశ్ భవిష్యత్తులో ఏపీనే నెంబర్ వన్‌గా ఉండాలనే టార్గెట్‌ను నిర్దేశించుకున్నామని చెప్పారు. ఆ దిశలో కార్యాచరణను వేగవంతం చేశామని తెలిపారు. 2030 నాటికి 5 వేల మెగావాట్ల అదనపు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపన లక్ష్యంగా సుజ్లాన్ సంస్థ ప్రణాళికలు రచించిందన్నారు. పెట్టుబడులతో ఏపీకి వచ్చే వారికి సింగిల్ విండోలో అనుమతులు ఇస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం మనం అధిక మొత్తంలో చమురును దిగుమతి చేసుకుంటున్నామని, దానికి ప్రత్యామ్నాయాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందని లోకేశ్? అన్నారు. ఇంధనరంగంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ మాలిక్యూల్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ‘సౌదీ అరేబియా’గా మారగలదని నేను విశ్వసిస్తున్నా.కేవలం ఇండియాకు మాత్రమే కాదు మొత్తం ప్రపంచానికే క్లీన్ ఎనర్జీని అందివ్వగలదని మా నమ్మకం. ముఖ్యమంత్రి విజన్ ఇది. మీకు తెలుసు ఆయన దూరదృష్టి ఉన్న నాయకుడు. ఆయన నిద్రపోరు, మనల్ని నిద్రపోనివ్వరు. అటువంటి పట్టుదల ఆయనకు ఉంది. ఇక్కడ పవర్ సెక్టార్‌కు చెందిన వారు చాలా మంది ఉన్నారు. టాటా, వారీ , యాక్సిస్‌తో పాటు సుజ్లాన్ మీరందరూ కలిసి ఈ ఎకోసిస్టమ్‌ను సృష్టించగలరని నేను భావిస్తున్నా. మీ అందరితో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నాం. మీకు ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నింటినీ పరిష్కరిస్తాం.

సుజ్లాన్‌కు ఆంధ్రప్రదేశ్ అనేది కేవలం ఒక మార్కెట్ మాత్రమే కాదని రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న వ్యూహాత్మక అనుబంధమని సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, పవన, సౌర, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో ఏపీ కీలక కేంద్రంగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## గ్రేట్ గ్రీన్ వాల్‌లో తాటి వనాలు

-మొదటిపేజీ తరువాయి

అడవులకు, రెండో అంచె తాటి వనాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు పవన్ తెలిపారు.

**ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం**

ప్రకృతి విపత్తుల నుంచి తీర ప్రాంతాన్ని రక్షించడం, వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించటమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర అటవీ శాఖ “గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మహా హరిత కుడ్యం)” ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం తీరప్రాంతం పొడవునా 5 కిలోమీటర్ల వెడల్పుతో పర్యావరణ కారిడార్ ఏర్పాటు చేయనుంది. దీన్ని తీరానికి బయోషీల్డ్‌గా (జీవ రక్షణ కవచం) తీర్చిదిద్దనుంది. మొత్తం 3 జోన్లతో గ్రేట్ గ్రీన్ వాల్‌ను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కార్యాచరణ మొదలైంది.

తీరప్రాంతానికి 5 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజలు తరచూ తుపానులు, సునామీలు, వరదలు, సముద్రమట్టం పెరుగుదల, తీరప్రాంత కోత ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు.

కృష్ణా–గోదావరి డెల్టాల్లోకి ఉప్పు నీరు చొచ్చుకుపోకుండా కాపాడే సహజ రక్షణ కవచాలైన నదీ ముఖద్వారాల పరిసర ప్రాంతాల్లో సముద్రపు కోత తీవ్రంగా ఉంది. దీని వల్ల భూమిని కోల్పోతున్నాం. పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. వరదలు పెరుగుతున్నాయి.

తుపానులు, వరదల వల్ల పంటలు, పశుసంపదతో పాటు మత్స్యకార మౌలిక వసతులకు తీవ్ర–నష్టం వాటిల్లుతోంది. కలుషిత నీరు, క్షీణిస్తున్న వ్యవసాయ భూములు ఆహార సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి.

ఈ తరహా సహజ విపత్తుల నుంచి రక్షించేందుకు ‘గ్రేట్ గ్రీన్ వాల్’ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. గ్రేట్ గ్రీన్ వాల్‌ను పూర్తి చేసి దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదే పదే చెబుతున్నారు.

**3 జోన్లతో ఏర్పాటు:**

జోన్–1: సముద్ర దిశ వైపునున్న అంచు (సీవార్డ్ ఎడ్జ్): నదీ ముఖద్వారాల వద్ద మడ అడవులు పెంచుతారు. నదీ ముఖం కాని ప్రాంతాల్లో షెల్టర్ బెల్ట్‌లు (చెట్ల వరసలు లేదా పొదల సమూహం) ఏర్పాటు చేస్తారు.

జోన్–2: గాలి నిరోధకాలు (విండ్ బ్రేక్స్): కాలువగట్లపై భారీ ఎత్తున మొక్కలు నాటతారు. రహదారులకు ఇరువైపులా మొక్కలు పెంచుతారు

జోన్–3: కమ్యూనిటీ బఫర్: ఆగ్రో ఫారెస్ట్రీ కింద సాగు చేయిస్తారు. ప్రజా భాగస్వామ్యంతో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతారు.

## జూడాల సమ్మె విరమణ

-మొదటిపేజీ తరువాయి

ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి.

3 దశలుగా ఆందోళనలు: ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (ఏపీ జూడా) ఆధ్వర్యంలో ఈనెల 11న తొలిదశ, 12 నుంచి రెండోదశ ఆందోళనలు కొనసాగాయి. అత్యవసర సేవలు మాత్రమే అందిస్తూ 16వ తేదీ వరకు నిరసనలు తెలిపారు. 15% స్టైపెండ్ పెంచాలన్న జూడాల డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గకపోవడంతో ఈనెల 17 నుంచి మూడో దశ ఆందోళనలో భాగంగా అత్యవసరంతోపాటు అన్ని సేవలూ నిలిపివేసి సమ్మెను తీవ్రతరం చేశారు. రోగులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సెకండరీ, పబ్లిక్ హెల్త్ పరిధి ఆసుపత్రుల్లోని వైద్యులను ప్రత్యామ్నాయంగా అందుబాటులోకి తెచ్చింది. బోధనాసుపత్రుల్లో రోజువారీ ఓపీ, ఐపీ, శస్త్రచికిత్సలు, డయాలసిస్, ట్రామా సేవలకు ఇబ్బంది కలగకుండా పర్యవేక్షిస్తోంది. జూడాలతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సమ్మె కొనసాగించారు. నేటితో వారి నిరసన ముగిస్తున్నట్లు తెలుస్తుంది.

# ఇక పచ్చటి ప్రకాశం

**ఒంగోలు :** ఫ్లోరైడ్ రక్కసి కోరల్లో చిక్కుకుని, తీవ్ర కరవుతో అల్లాడిపోయిన పశ్చిమ ప్రకాశం నేలలకు జీవనాడి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కల ఎట్టకేలకు సాకారమవుతోంది. మూడు దశాబ్దాల క్రితం 1996లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మళ్లీ తన చేతుల మీదుగానే తొలి దశను జాతికి అంకితం చేసే స్థాయికి తీసుకురావడం ఆంధ్రప్రదేశ్ సాగునీటి రంగ చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. ప్రకాశంతో పాటు నెల్లూరు, కడప జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు, సుమారు 23 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పం నేడు సంపూర్ణ వాస్తవ రూపం దాల్చింది.వెలిగొండ ప్రాజెక్టు ప్రస్థానాన్ని నిశితంగా గమనిస్తే.. చంద్రబాబు అధికారంలో ఉన్న కాలంలోనే ఈ ప్రాజెక్టు పనులు పరుగులు తీశాయి. నల్లమల అడవుల గుండా అత్యంత సంక్లిష్టమైన రెండు భారీ సొరంగాలను తవ్వి కృష్ణా జలాలను తరలించే ఈ ఇంజనీరింగ్ అద్భుతాన్ని గత పాలకులు ఖర్చు దండగ అనుకుంటూ తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఎన్నికల ముందు అరకొర పనులతో ప్రారంభోత్సవాల డ్రామాలు ఆడినప్పటికీ, క్షేత్రస్థాయిలో నీటిని నింపే పనులు మాత్రం ముందుకు సాగలేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టువదలని విక్రమార్కుడిలా చంద్రబాబు నిధుల కొరతను అధిగమించి, గత రెండేళ్ల కాలంలోనే రూ.2,250 కోట్లకు పైగా వెచ్చించి మొదటి దశ పనులను శరవేగంగా కొలిక్కి తెచ్చారు.చరిత్రలో ఏ భారీ నీటిపారుదల ప్రాజెక్టులోనూ లేని విధంగా, జలాశయంలోకి నీటిని విడుదల చేయడానికి ముందే ముంపు బాధితులకు పునరావాసం, పరిహారం పూర్తి చేయడం చంద్రబాబు ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనం. గతంలో ప్రాజెక్టులు పూర్తయినా నిర్వాసితులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి ఉండేది. కానీ వెలిగొండ విషయంలో ఆ పరిస్థితి రానివ్వకుండా, ప్రాజెక్టును ప్రారంభించే సమయానికే మూడో విడత కింద రూ.250 కోట్ల పరిహారం విడుదల చేశారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 6,206 ముంపు కుటుంబాలకు రూ.768 కోట్లకు పైగా చెల్లించి, దాదాపు 85 శాతం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని పారదర్శకంగా పూర్తి చేసి బాధితుల కన్నీళ్లు తుడిచారు.నిర్వాసితులకు న్యాయమైన నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవడంతో పాటు, అటు దశాబ్దాలుగా చుక్క నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు సాగునీరు అందించే ఏర్పాట్లు చేయడంతో ఇటు నిర్వాసితులు, అటు అన్నదాతలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నల్లమల సాగర్ జలాశయం ద్వారా కరవు నేలలు సస్యశ్యామలం కాబోతుండటం ప్రాంతీయ అభివృద్ధికి నూతన ఊపునిస్తోంది. చిత్తశుద్ధి, సంకల్ప బలం ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా దశాబ్దాల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయవచ్చని నిరూపిస్తూ.. చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ, ప్రకాశం ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. నిర్వాసితులు, అటు అన్నదాతలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నల్లమల సాగర్ జలాశయం ద్వారా కరవు నేలలు సస్యశ్యామలం కాబోతుండటం ప్రాంతీయ అభివృద్ధికి నూతన ఊపునిస్తోంది. చిత్తశుద్ధి, సంకల్ప బలం ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా దశాబ్దాల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయవచ్చని నిరూపిస్తూ.. చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ, ప్రకాశం ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల, కదిలించే వార్త

ఆగస్టు 25:జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మంగళవారం తన నివాసంలో నేత్రదాన అవగాహనా పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం యొక్క ప్రాముఖ్యత, సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరంపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా నేత్రదాన అవగాహనా పోస్టర్లను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ మహోన్నత దాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, మరణానంతరం కూడా ఒక వ్యక్తి ఇద్దరు అంధులకు చూపును అందించే అవకాశం నేత్రదానం ద్వారా లభిస్తుందని అన్నారు. నేత్రదానం అనేది అత్యంత గొప్ప మానవతా సేవ అని, సమాజంలో ప్రతి కుటుంబం నేత్రదానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అంధత్వం నివారణలో నేత్రదానం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలు మూఢనమ్మకాలను విడిచిపెట్టి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా నిర్వహించడం ద్వారా మరింత మంది నేత్రదాతలు ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మునిసిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేత్రదానం ద్వారా అంధులకు కొత్త జీవితాన్ని అందించవచ్చని, ప్రతి కుటుంబం ఈ విషయంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం పెంచేందుకు యువత, స్వచ్ఛంద సంస్థలు మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, కుటుంబంలో ఎవరైనా మరణించిన వెంటనే 9966509364 నంబర్‌కు సమాచారం అందిస్తే సేవాసమితి ప్రతినిధులు పార్థివ దేహం వద్దకే చేరుకుని ఉచితంగా కార్నియాలను సేకరిస్తారని తెలిపారు. మరణించిన 4 నుంచి 6 గంటల లోపు కార్నియాలను సేకరించడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును అందించే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సేవాసమితి ఆధ్వర్యంలో గత



కొన్ని సంవత్సరాలుగా నిరంతరం నేత్రదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వందలాది కుటుంబాలను సంప్రదించి నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ద్వారా సేకరించిన కార్నియాలను ప్రముఖ నేత్ర ఆసుపత్రులకు పంపించి అంధులకు చూపును అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రచారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నేత్రదానంపై సానుకూల నిర్ణయం తీసుకుని మరణానంతరం నేత్రదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు,సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, మహేష్,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్,నేత్రదాన స్వచ్ఛంద కార్యకర్తలు, సామాజిక సేవకులు పాల్గొని నేత్రదానంపై అవగాహన కల్పించే పోస్టర్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమం ముగింపులో నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అభయాంజనేయ స్వామికి విశేష పూజలు
## ప్రత్యేక అలంకారంలో అభయ ఆంజనేయ స్వామి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25

పులివెందుల పార్లపల్లి రోడ్డు సమీపాన కొలువైయున్న కోతి సమాధి అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మంగళవారం, ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధ లింగస్వామి ఆధ్వర్యంలో, స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, సింధూర పూజ, ఆంజనేయ స్వామి అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. అనంతరం ఉభయదారులకు భక్తులకు సంకల్ప పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శ్రీనివాసన్ రెడ్డి, అర్చకులు సిద్ధ లింగస్వామి మాట్లాడుతూ శ్రావణమాసాన్ని పురస్కరించుకుని అభ యాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారాలలో భక్తిశ్రద్ధలతో స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు, ఈ శ్రావణమాస పూజా కార్యక్రమాలలో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. భక్తులు ఎవరైనా శ్రావణమాసంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించదలచిన వారు ఆలయ అర్చకులు సిద్ధ లింగస్వామి సంప్రదించవలెను తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్
## -ఆగస్టు 29 నుంచి పోటీలు.. విజేతకు రూ.30 వేలు, రన్నరప్‌కు రూ.20 వేలు



వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త):

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్--2026 నిర్వహించనున్నట్లు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి యాసిన్ తెలిపారు. ఆగస్టు 29, 30, 31 తేదీల్లో ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. టోర్నమెంట్‌లో కేవలం 16 జట్లకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 'ఫస్ట్ కమ్.. ఫస్ట్ సర్వ్' ప్రాతిపదికన జట్ల నమోదు ఉంటుందని పేర్కొన్నారు. పాల్గొనే జట్లు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లేదా కరస్పాండెంట్ అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. విజేత జట్టుకు రూ.30,000, రన్నరప్ జట్టుకు రూ.20,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే తమ జట్లను నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 7893447784, 9581965939, 6303254192 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# మహారాష్ట్ర నిర్ణయం దేశ సమగ్రతకు గొడ్డలిపెట్టు
## -ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు మరాఠీ తప్పనిసరి నిర్ణయాన్ని ఉపసంహరించాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె, ఆగస్టు 25 (కదిలించే వార్త):

మహారాష్ట్రలో ఆటోలు, ట్యాక్సీలు నడిపే వారికి మరాఠీ భాష తప్పనిసరి చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ సమైక్యత, సమగ్రతకు విఘాతం కలిగించే విధంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. మంగళవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలతో కూడిన దేశమని, ప్రజల జీవనోపాధికి సంబంధించిన వృత్తుల్లో భాష ఆధారంగా ఆంక్షలు విధించడం సమంజసం కాదన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల మధ్య భాషాపరమైన విభేదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

### రైతుల కోసం జీవితాంతం పోరాడిన మల్లారెడ్డి
### సారంపల్లి మల్లారెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం: తులసిరెడ్డి

రైతు ఉద్యమ నేత, రైతు బాంధవుడు, భారతీయ కిసాన్ సభ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి తీవ్ర విచారం కలిగించిందని తులసిరెడ్డి అన్నారు. రైతులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం మల్లారెడ్డి జీవితాంతం అలుపెరుగని



పోరాటం చేశారని కొనియాడారు. సాగునీటి, వ్యవసాయ రంగాలపై ఆయనకు అపారమైన అవగాహన ఉండేదన్నారు. నిరాడంబరంగా జీవిస్తూ రైతాంగ ప్రయోజనాల కోసం పనిచేసిన ఆయన మరణం రైతులకు తీరని లోటని పేర్కొన్నారు. మరణానంతరం నేత్రదానం, చర్మదానం, అవయవదానం, దేహదానం చేయడం గొప్ప సేవా స్ఫూర్తికి నిదర్శనమన్నారు. మల్లారెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్‌గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అనాథ శరణాలయంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు
## -మదర్ థెరిస్సా సేవా స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి
## - ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ



వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త): మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం అనాథ శరణాలయంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఉత్తమ ఆచరణ ప్రక్రియల్లో భాగంగా ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హెల్పింగ్ హార్ట్స్' ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వేంపల్లె సమీపంలోని రాజీవ్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ శరణాలయంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్లు సజియాబేగం, హరిత, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి చిన్నారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవా స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలవడం ద్వారా మానవతా విలువలు మరింత పెంపొందుతాయని అన్నారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, మానవతా విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యతను కూడా కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సభ్యులు, అనాథ శరణాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని గండి క్షేత్రానికి భజన బృందం పాదయాత్ర
## -70 కిలోమీటర్లు కాలినడకన గండికి.. గ్రామాల్లో పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు

గండి ఆగస్టు 25 (కదిలించే వార్త):

వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ సింహాద్రిపురం మండలం గురజాల గ్రామానికి చెందిన భక్త భజన మండలి సభ్యులు మంగళవారం గండి క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. గురజాల నుంచి సుమారు 70 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన భజనలు చేసుకుంటూ గండి క్షేత్రానికి తరలివెళ్లారు. మార్గమధ్యంలోని గ్రామాల్లో భజన బృందానికి ప్రజలు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ గండి క్షేత్రానికి చేరుకున్న అనంతరం శ్రీ వీరాంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా గురజాల గ్రామం నుంచి గండి క్షేత్రానికి పాదయాత్రగా వెళ్లి స్వామివారికి భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని భజన మండలి సభ్యులు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామాల్లో పాడిపంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రతి ఏడాది గండి అంజన్నను ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ గండి క్షేత్రానికి పాదయాత్ర చేయడం తమకు ఆనవాయితీగా మారిందన్నారు. అంజన్నను భక్తితో కొలిచి భజనలు చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడన్న విశ్వాసం తమ గ్రామస్థుల్లో ఉందని తెలిపారు.



# హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్ట్.. ఇద్దరికి రిమాండ్
## -మైనర్‌ను జువైనల్ హోమ్‌కు తరలింపు
## -ఎస్సై తిరుపాల్ నాయక్

వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో ఈ నెల 23న రాత్రి జరిగిన హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వేంపల్లి టౌన్ ఎస్సై తిరుపాల్ నాయక్ తెలిపారు. అరెస్టయిన వారిలో ఇద్దరు మేజర్లు కాగా, మరో వ్యక్తి మైనర్ బాలుడని వెల్లడించారు. ఎస్సై తిరుపాల్ నాయక్ తెలిపిన వివరాల మేరకు ఈ నెల 23న రాత్రి 9 గంటల సమయంలో వేంపల్లి టౌన్‌లోని పుల్లయ్యతోటకు చెందిన షేక్ మహమ్మద్ రఫీ తన బైక్‌పై వెళ్తుండగా నిందితులు అడ్డగించి దాడికి పాల్పడ్డారు. వ్యక్తిగత కక్షల నేపథ్యంలో కత్తితో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా నిందితులను వేంపల్లి టౌన్‌లోని హనుమాన్ సర్కిల్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో షేక్ నాసీర్ అహమ్మద్ అలియాస్ నాసీర్ (23), షేక్ ఇయాజ్ అలియాస్ మహమ్మద్ ఇయాజ్ (23)తో పాటు మరో మైనర్ బాలుడు ఉన్నట్లు చెప్పారు. ఇద్దరు మేజర్ నిందితులను పులివెందుల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు. దీంతో వారిని పులివెందుల సబ్‌జైలుకు తరలించామన్నారు. మైనర్ బాలుడిని కడప జువైనల్ హోమ్‌కు తరలించినట్లు వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు.

# మున్సిపల్ శాఖాధిపతులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం

- -ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- -పన్ను 100% వసూలుకు సిబ్బంది కృషి చేయాలి
- -కార్యాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలి
- -విధులు నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తప్పవు
- -మున్సిపల్ కమిషనర్ తనూజ



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25

పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ మున్సిపల్ కార్యాలయం లోని అన్ని శాఖాధిపతులతో మరియు కార్యాలయ సిబ్బంది తో శాఖల వారీగా మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా కార్యాలయ సిబ్బంది అందరూ సమయ పాలన



పాటించాలన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను,మరియు షాపింగ్ రూముల బాడుగలను నూరు శాతం వసూలుకు రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. నీటి సరఫరా,వీధి లైట్ల నిర్వహణ మరియు భూగర్భ డ్రైనేజీ నిర్వహణ వంటి విషయాలలో ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పట్టణం నందు ఎక్కడే గాని అనధికార కట్టడాలు నిర్మించకుండా ప్లానింగ్ విభాగం చూసుకోవాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ,తడి చెత్త,పొడిచేత్త సేకరణ మరియు పట్టణ పరిశుభ్రత కోసం శానిటేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. విధులు యందు నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అలాగే త్వరలో జరగబోవు మున్సిపల్ ఎన్నికలకు సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్. అవినాష్ ముందస్తు పుట్టిన శుభాకాంక్షలు తెలిపిన రెడ్యం సోదరులు.

**-ఈడీ సోదాలపై అవినాష్ తో చర్చించిన రెడ్యం.**

**- చేయని తప్పుకు మానసిక క్షోభ అనుభవిస్తున్న వై.ఎస్. అవినాష్**

**-'వివేక' కేసులో ఉన్న రాజకోట రహస్య మేమి? దీని వెనకున్న బిగ్ బాస్ ఎవ్వరు?**

**-నర్రెడ్డి సునీతమ్మ దంపతులు వెళ్ళడించాలని రెడ్యం డిమాండ్.**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25

పులివెందుల లోని కడప పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్. అవినాష్ రెడ్డి స్వగృహం లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నేత కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డి లు మంగళవారం ఉదయం వై.ఎస్. అవినాష్ కు పట్టు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. హ్యాట్రిక్ ఎంపీ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ల ఎవ్వరికి అందనంత ఎత్తుకు ఎదగాలని... రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి చేరాలని తాము కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించి నట్లు రెడ్యం సోదరులు తెలిపారు. అనంతరం రెడ్యం వెంకట సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం రాత్రనక, పగలనక కృషి చేసే వై.ఎస్.అవినాష్ మాజీ మంత్రి వై.ఎస్ వివేకా కేసులో కడిగిన ముత్యంలా బైటకు వస్తారని... అవినాష్ పై పడ్డ నిందలు తొలగి పోతాయన్న ధీమాను ఆయన వ్యక్త పరిచారు. ఈ డీ సోదాల పై వై.స్. అవినాష్ తో రెడ్యం చర్చించి ఎప్పటికీ మీతో ఉంటామని ఆయన స్పష్టం చేశారు. తాను ఎలాంటి పరిస్థితుల్లో ఎన్ని కష్టాలు వచ్చినా దైర్యం గా ఎదుర్కొంటానని, తాను ఎన్ని ఇబ్బదులు ఎదుర్కొన్నా చిన్న తప్పు కూడా చేయనని, తాను ప్రజలకోసం... వారి కష్టాలను తీర్చడం కోసం తాను పని చేస్తానని అవినాష్ తనతో అన్నట్లు రెడ్యశీ తెలిపారు.తాను తప్పు చేయనప్పుడు ఈ డీ సోదాల పై మాట్లాడాల్సిన అవసరమే రాదని... తప్పు చేయని తనుకు ఏమీ కాదని వైసిపి శ్రేణులు,నేతలు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదని అవినాష్ తేల్చి చెప్పారని రెడ్యం తెలిపారు.దాదాపు 4 సంవత్సరాల క్రితమే అప్రూవల్ గా మారిన డ్రైవర్ దస్తగిరి సెక్షన్ 161 సి ఆర్ పిసి స్టేట్ మెంట్ లో పోలీసు ఎదుట,సెక్షన్ 164 సి ఆర్ పిసి స్టేట్ మెంట్ లో కోర్టు లో మెజిస్ట్రేట్ ఎదుట ప్రమాణం చేసి,సంతకం చేసి తానే వివేకా ను నరికి, నరికి అతి దారుణంగా చంపానని చెప్పినా దస్తగిరిని ఎందుకు అరెస్ట్ చేయ లేదు?దస్తగిరి ముందస్తు బెయిల్ పై వివేక కుమార్తె డా॥నర్రెడ్డి సునీతమ్మ ఎందుకు అభ్యంతరశీ పెతుతూ కోర్టు లో పిటేషన్ ఎందుకు వేయలేదు?.. అదే విదంగా దస్తగిరి అప్రూవల్ గా మారక మునుపే అరెస్టు చేసి తర్వాత అప్రూవర్ గా మార్చి ఉంటే కేసు విచారణ పూర్తి అయ్యేవరకు దస్తగిరికి బెయిల్ వచ్చేది కాదన్న విషయం తెలిసి సునీతమ్మ ఎందుకు దృష్టిసారించలేదు? ఎందుకు నిరక్ష్యం వహించారు? అదేవిదంగా వివేకా పిఎ మూలి క్రిష్ణా రెడ్డి వద్ద ఉన్న వివేకా రాసినట్టు చెబుతున్న లేఖను సునితమ్మ భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి దాచమని చెప్పినప్పటికీ దానిపై సునీతమ్మ ఎందుకు మౌనంగా ఉన్నారు? ఎందుకు నోరు విప్పడం లేదు?సునీతమ్మ కేసులు వాదించే, 'వివేక'ను అతిదారుణంగా చంపానంటున్న దస్తగిరి కేసులు వాదించే,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసులు వాదించే ప్రముఖ న్యాయవాది సిద్దార్థ్ లూథ్ర ఒక్కడే కావడం వెనుక ఉన్నా మర్మం ఏమి? వీటిపై తాను పలుసార్లు పత్రికా ముఖంగా సవాల్ విసిరినా సునీతమ్మ గానీ ఆమె భర్త రాజ శేఖర్ రెడ్డి గానీ ఎందుకు సమాదానం చెప్పడం లేదు? దీని వెనుక ఉన్న రాజ కోట రహస్యం ఏమి? దీనిని నడిపిస్తున్నా బిగ్ బాస్ ఎవరు ? అని ఆయన నిలదీస్తూ దీనపై ఇవ్వటికైనా సమాదానం చెప్పాలని రెడ్యం డిమాండ్ చేశారు. అవినాష్ ముందస్తు పుట్టినరోజు వేడుకల్లో... పత్రికా సమావేశం లో పాల్గొన్న ఏ.పి. మైన్స్ మాజీ డైరెక్టర్ లింగారెడ్డి వీర ప్రతాప్ రెడ్డి ,వైఎస్సార్ సిపీ నేతలు మల్లె. ఓబయ్య యాదవ్, తిప్పసాని రంగారెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులరెడ్డి తరితరులు ఉన్నారు.

# డా. ఎం. భాస్కరయ్యకు పీహెచ్‌డీ పట్టా

**-ఆప్టోఎలక్ట్రానిక్ మెటీరియల్స్, నానోమెటీరియల్స్‌పై పరిశోధనకు గుర్తింపు**




వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త):

ఆర్‌జియుకెటి--ఏపీ ఆర్‌కే వ్యాలీ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం. భాస్కరయ్యకు ప్రతిష్ఠాత్మక వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , వెల్లూరు నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా లభించింది. ఆప్టోఎలక్ట్రానిక్ మెటీరియల్స్, నానోమెటీరియల్స్ రంగంలో ఆయన చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు.డా. భాస్కరయ్య 2010లో ఐఐటీ ఢిల్లీ నుంచి అప్లైడ్ ఆప్టిక్స్‌లో ఎం.టెక్ పూర్తి చేశారు. అదే ఏడాది ఆర్‌జియుకెటి ఆర్‌కే వ్యాలీలో భౌతిక శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి విద్యార్థులకు సేవలందిస్తున్నారు.అనంతరం వీఐటీ వెల్లూరులో ప్రొఫెసర్ షేక్ కలీముల్లా పర్యవేక్షణలో డాక్టరల్ పరిశోధన కొనసాగించారు. ఆప్టోఎలక్ట్రానిక్ మెటీరియల్స్, నానోమెటీరియల్స్ రంగంలో ఆయన చేసిన పరిశోధనా కృషికి పీహెచ్‌డీ పట్టా లభించడం పట్ల ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.డా. భాస్కరయ్య సాధించిన ఈ విద్యా విజయాన్ని పురస్కరించుకుని ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అధ్యాపక బృందం, సిబ్బంది ఆయనను అభినందించారు. పరిశోధనా రంగంలో ఆయన సాధించిన విజయం సంస్థకు గర్వకారణమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని పరిశోధనా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై కూటమి క్రెడిట్ చోరీ

**-పులివెందుల అభివృద్ధిపై తప్పుడు ప్రచారాలు చెల్లవు**

**-జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25

పులివెందుల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని తప్పుడు ప్రచారాలను ఇప్పటికైనా మానుకోవాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నియోజకవర్గంలో 65 నుంచి 70 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో దాదాపు 70 శాతం మేర పూర్తయిన తాగునీటి ప్రాజెక్టు పనులను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,గత 30 నెలలుగా కనీసం ఒక్క పైపు కూడా వేయకుండా, పూర్తయిన పనులను తామే చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబుకు పులివెందుల ప్రజలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే మిగిలిన 30 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేసి,ఇంటింటికీ తాగునీరు అందించాలని సవాల్ విసిరారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే 90 శాతం పనులు పూర్తయిన పులివెందుల



మెడికల్ కాలేజీని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయం వచ్చిందని తూతూమంత్రంగా గుంతలు తవ్వి పైపులు పరిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని హెచ్చరించారు. అనుకూల మీడియా మాధ్యమాల ద్వారా ఎంత అసత్య ప్రచారం చేసినా పులివెందుల ప్రజలు అమాయకులు కారని, సోషల్ మీడియా వేదికగా వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుంచుతామని స్పష్టం చేశారు.

# పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం

**-96 శాతం పనులు పూర్తి.. త్వరలో ఇంటింటికీ తాగునీరు**

**- జనసేన నేత దాసరి రవిశంకర్**



వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త): పులివెందుల నియోజకవర్గ ప్రజల చిరకాల తాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ తెలిపారు. గతంలో నిలిచిపోయిన మెగా వాటర్ గ్రిడ్ పథకానికి కూటమి ప్రభుత్వం పునరుజ్జీవం కల్పించి పనులను వేగవంతం చేసిందన్నారు.మంగళవారం వేంపల్లెలో దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పథకాన్ని పునరుద్ధరించి పనులను వేగవంతం చేస్తున్నందుకు పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.రూ.480 కోట్ల అంచనా వ్యయంతో ఏడు మండలాల్లోని సుమారు 5.5 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపట్టినట్లు రవిశంకర్ తెలిపారు. ప్రస్తుతం పథకంలో 96 శాతం పనులు పూర్తికాగా, పైప్‌లైన్ పనులు 99 శాతం పూర్తయ్యాయని చెప్పారు.మొత్తం 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు గాను ఇప్పటికే 1,106 కిలోమీటర్లు పూర్తయ్యాయని తెలిపారు. నీటి శుద్ధి ప్లాంట్, ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు కూడా పూర్తయినట్లు పేర్కొన్నారు.పలు ప్రాంతాలకు ఇప్పటికే తాగునీరుపులివెందుల పట్టణం, గ్రామీణ ప్రాంతం, సింహాద్రిపురం మండలాల్లో పనులు పూర్తయ్యాయని, ఆయా ప్రాంతాలకు ఇప్పటికే తాగునీరు అందుతోందని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో పనులను త్వరగా పూర్తి చేసి ఇంటింటికీ తాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు రవిశంకర్ పేర్కొన్నారు.మెగా వాటర్ గ్రిడ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు గణనీయం గా తగ్గుతాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రంగారెడ్డి, కృష్ణ, రామాంజనేయులు, చెన్నకృష్ణరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం చేయండి

**-రాజీవ్ నగర్ రింగ్ రోడ్డు బాధితుల ఆవేదన**

**-ఆదుకోవాలంటూ ఎంపీ అవినాష్ రెడ్డికి వేడుకోలు**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25

పులివెందుల పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ రింగ్ రోడ్డు అభివృద్ధి పనులలో భాగంగా నివాసాలు కోల్పోతున్నటువంటి వారికి న్యాయం చేయాలంటూ జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి బాధితులు విన్నవించుకున్నారు. ముద్దనూరు నుండి కోడికొండ చెక్ పోస్ట్ వరకు నాలుగు లైన్ల బ్రౌన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులలో భాగంగా రాజీవ్ నగర్ కాలనీ వాసులు రహదారి వెంబడి ఉన్నటువంటి గృహాలను కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలతో సమస్యను పరిష్కరించాలంటూ రాజీవ్ నగర్ కాలనీవాసులు ఇప్పటికే వైకాపా మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి ద్వారా పులివెందుల ఆర్డీవోకు విన్నవించుకోగా నేడు పులివెందుల పర్యటనలో భాగంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి కి వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఇతర వైకాపా నాయకుల ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు బాధిత కుటుంబాలు న్యాయం చేయాలంటూ అవినాష్ రెడ్డికి విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి ప్రత్యామ్నాయ మార్గాలతో బాధితులకు న్యాయం జరిగే చర్యలను తీసుకునేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కుల్లాయప్ప మరియు బాధిత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా బిందేశ్వరి పసాద్ మండల్ జయంతి వేడుకలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 ఆగస్టు

తిరుపతిలో ప్రముఖ సంఘ సంస్కర్త, మాజీ పార్లమెంట్ సభ్యుడు, వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు బీసీ సంఘర్షణ సమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డీబి ఆర్ రోడ్లో ఉన్న బీపీ మండల్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపినాథ్ రెడ్డి, కట్టమంచి చంద్రబాబు యాదవ్ లు మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడు బీపీ మండల్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, కట్టమంచి చంద్రబాబు యాదవ్, బిజెపి తిరుపతి తూర్పు మండల అధ్యక్షులు ఆదం అనిల్ రెడ్డి, నార్త్ మండల అధ్యక్షులు లోక ప్రభాకర్ నాయుడు, అలిపిరి మండల మాజీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, సెంట్రల్ మండల ఉపాధ్యక్షులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు పెరియస్వామి రామ్ కుమార్, తులసి రామ్ నాయుడు, జనార్దన్ రెడ్డి, బీసీ సంఘర్షణ సమితి నాయకులు సాకం ప్రభాకర్, బుస గాని లక్ష్మయ్య, వెంకట ముని తదితరులు పాల్గొన్నారు.



# వేంపల్లెలో విస్తృతంగా వాహన తనిఖీలు

**-ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. హెల్మెట్ తప్పనిసరి**

**- సీఐ నరసింహులు**

**-మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు.. లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరి**



వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త):

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వేంపల్లి పోలీసులు పట్టణంలో మంగళవారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ-చలాన్లు విధించారు. అదే సమయంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ టి. నరసింహులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రయాణించాలని కోరారు.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దుతల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సీఐ సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని, ఇతరుల భద్రతకు కూడా ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సీఐ తెలిపారు. వాహనానికి సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. నిబంధనలు పాటించని వారిపై ఈ-చలాన్లు విధించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వాహనం నడిపేటప్పుడు వేగం కంటే భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఐ నరసింహులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసమేనని, వాటిని పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. వేంపల్లి పట్టణంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీఐ తెలిపారు.



# క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోండి.

## -నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 25 ఆగస్టు అమరావతి ఛాంపియన్ షిప్ – 2026 లో పాల్గొంటున్న క్రీకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తారకరామ స్టేడియం, క్యాంపస్ స్కూలు , మహిళా విశ్వవిద్యాలయం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్న క్రీడా పోటీలను, ఏర్పాట్లను తిరుపతి నగర కమిషనర్ ఎం.జయకృష్ణ సందర్శించారు. వారికి కల్పించిన సౌకర్యాలను క్రీడాకారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, పారిశుధ్యం, తాగునీరు, విశ్రాంతి, వైద్య సౌకర్యాలు వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అధికారులు ఆదేశించారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన పోటీతత్వం, నిబద్ధత, క్రమశిక్షణ పెంపొందుతాయని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, సానిటరీ సూపర్వైజర్ చెంచయ్య మరియు సిబ్బంది, క్రీడాకారులు ఉన్నారు.

# వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన

## -రజకులకు ఆరోగ్య, జీవిత బీమా కల్పించాలి: లోగిడి జయన్న



కడప ఆగస్టు 25 కదిలించే వార్త

రజక వృత్తిదారులకు ఆరోగ్య, జీవిత, ప్రమాద బీమాతో కూడిన ప్రత్యేక సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ రజక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న డిమాండ్ చేశారు.తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన 'వెన్నుపోటు పార్టీ--బీసీల వంచన' బీసీ గర్జన ముఖ్య నేతల సమావేశంలో ఆయన రజకుల సమస్యలను ప్రస్తావించారు. మురికి బట్టలు, ఆసుపత్రుల్లో రోగులు ఉపయోగించిన వస్త్రాలను ఉతుకుతూ సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న రజకులు అనేక అనారోగ్యాలు, అంటువ్యాధుల ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అందిస్తున్న తరహాలో రజక వృత్తిదారులకు కూడా ఆరోగ్య, జీవిత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, సమానత్వం, గౌరవప్రదమైన జీవనం రజకులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### చంద్రబాబుపై జయన్న విమర్శలు

దేశంలోని 18 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, ఆంధ్రప్రదేశ్‌లోనూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారని జయన్న గుర్తుచేశారు. 2024లో కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటికీ ఈ అంశంపై కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.రజకులను సభల్లో పొగడటం కంటే వారి జీవితాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాకుండా వాటిని ఆచరణలో చూపాలని సూచించారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేశారని, వారిని చూసి చంద్రబాబు నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రస్తుత ముఖ్యమంత్రికి 'రెడ్ బుక్' అమలు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం గుర్తుకు రావడం లేదని లోగిడి జయన్న విమర్శించారు.

# కత్తలూరులో పోలీసుల పల్లె నిద్ర

## -స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

## - సీఐ నరసింహులు

వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కత్తలూరు గ్రామంలో పోలీసులు పర్యటించి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు వేంపల్లి సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలో 'పల్లె నిద్ర' నిర్వహించిన పోలీసులు గ్రామస్థులతో మమేకమై ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, శాంతిభద్రతలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవ్యతిరేక, నేరపూరిత, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు వివరించారు. మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి యాప్ వినియోగం, దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం వంటి కీలక సమాచారాన్ని వెల్లడించవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, 'సే నో టు డ్రగ్స్' సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతుందని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీఐ నరసింహులు సూచించారు.





# పోలీసు--రవాణా శాఖల సంయుక్త తనిఖీలు

## -గరుడ వారధిపై ప్రత్యేక హెల్మెట్ తనిఖీలు

## -హెల్మెట్ ధరించని 450 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు



తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 25 ఆగస్టు

తిరుపతిలో రోడ్డు భద్రతను పెంపొందించడంతో పాటు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించేందుకు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకునే ఉద్దేశంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు గరుడ వారధిపై ప్రత్యేక హెల్మెట్ తనిఖీలు నిర్వహించారు.రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన 450 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి, మొత్తం రూ.4,50,000 జరిమానా విధించారు.ఈ తనిఖీల్లో తిరుపతి డీఎస్పీ శ్రీ కొండయ్య, సీఐ భాస్కర్ నాయక్ మరియు వారి సిబ్బంది, రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికా నాజ్, మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత పాల్గొన్నారు.హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం: ఋూ మురళీమోహన్ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ, మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 129 ప్రకారం ద్విచక్ర వాహనదారులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారిపై సెక్షన్ 194ఔ ప్రకారం చర్యలు తీసుకుంటామని, అదే ఉల్లంఘనను పునరావృతం చేసిన సందర్భంలో నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్‌కు సంబంధించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్రాఫిక్ డీఎస్పీ కొండయ్య మాట్లాడుతూ, "హెల్మెట్ జరిమానా నుంచి తప్పించుకునే సాధనం కాదు; ప్రాణాలను కాపాడే రక్షణ కవచం" అని పేర్కొన్నారు. తిరుపతి నగరంలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు మరియు రవాణా శాఖలు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలను కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు.

# పులివెందులశిల్పారామం లోచైర్‌పర్సన్ సి. మంజులా రెడ్డి పర్యటన



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25ఆంధ్రప్రదేశ్ శిల్పారామం చైర్‌పర్సన్ సి. మంజులా రెడ్డి మంగళవారం పులివెందులలోనిశిల్పారామంను సందర్శించి, అక్కడి ప్రాంగణాన్ని, వివిధ సౌకర్యాలను మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పులివెందులశిల్పారామంలోజరుగుతున్న కార్యకలాపాలను సమీక్షించి, సందర్శకుల సంఖ్యను (ఫుట్‌ఫాల్స్) మరింత పెంచేందుకు, ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, శిల్పారామం, పులివెందులను ఆదేశించారు. శిల్పారామం అభివృద్ధి మరియు ప్రోత్సాహానికి తనవంతు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని ఆమె తెలిపారు.అనంతరం చైర్‌పర్సన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందితో మాట్లాడి, సందర్శకుల సౌకర్యాలు మరియు సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా మరియు అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.అలాగే శిల్పారామం, పులివెందుల మరియు శిల్పారామం, కడప అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాల కోసం జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ గారిని కలిసి చర్చిస్తానని చైర్‌పర్సన్ తెలిపారు. ఇరు యూనిట్లలో సౌకర్యాలు మరియు కార్యకలాపాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.చైర్‌పర్సన్ పర్యటన శిల్పారామం, పులివెందుల అభివృద్ధికి మరియు యూనిట్ సమర్థవంతమైన నిర్వహణకు సిబ్బందికి విలువైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మేము ఇండ్లు కోల్పోతున్నాం - నష్టపరిహారం చెల్లించండి

## -రాజీవ్ గాంధీ కాలనీ వాసులు ఆర్డిఓ చిన్నయ్య కు వినతి

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 25 ముద్దనూరు నుండి బెంగళూరుకు నేషనల్ హైవే రహదారి వేస్తున్న సందర్భంలో పులివెందుల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీ సమీపంలో రోడ్డుకు పక్కలో ఉన్న కొన్ని ఇల్లు రోడ్డు కొలతలలోకి పోయాయి. అయితే నేషనల్ హైవే రోడ్డు కాంట్రాక్టర్లు వారికి ఎటువంటి పరిహారము చెల్లించకుండా పనులు మొదలు పెట్టడంతో ఆ కాలనీవాసులు త్రీవరా ఇబ్బందులకు గురవుతున్నామని ఇంటి ముందర గుంతలు పగడంతో గుంతలలో పడాల్సిన పరిస్థితి నెలకొంది అని కాలనీవాసులు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి మంగళవారం తీసుకొచ్చారు. ఇందుకు ఆయన వెంటనే స్పందిస్తూ వారితోపాటు ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఆర్డీవో చిన్నయ్యకు కాలనీవాసులతో కలిసి వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు ఆయనకు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుండా వారి ఇంటి ముందర గుంతలు తొగడం చాలా దారుణమన్నారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వ స్థలాన్ని చూపించి వారికి నష్టపరిహారం చెల్లిస్తే వారు అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుంటారన్నారు. అలా చేయకుండా నేషనల్ హైవే కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లు ఇళ్ళ ముందర గుంతలు తొక్కడంతో దుమ్ము దూలికి కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పిల్లలు వృద్ధులు అరహదారిలో నడవాలంటే చాలా కష్టంగా ఉందని వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించి స్థలాలు చూపించాలని ఆయనను కోరారు.

### మాకు న్యాయం జరగకుంటే కార్యాలయం వద్దనే పురుగులు మందు తాగుదాం

### ఇల్లు కోల్పోతున్న బాధితులు

ఎన్ఎచ్ ఫోర్ లైన్ కు పోతున్న మా ఇళ్లకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, అలాగే మాకు స్థలాన్ని కూడా చూపించాలని అలా చేయకుండా పనులు చేస్తే ఆర్డిఓ కార్యాలయం ముందరే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామన్నారుఇందుకు ఆర్డిఓ చిన్న స్పందిస్తూ మీరిచ్చిన అర్జుని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం రోజు అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి మీకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాంట్రాక్టర్లకు చెప్పడం జరుగుతుందన్నారు.



# కత్తలూరు, తాళ్లపల్లిలో 'పొలం పిలుస్తోంది'

## -రైతులంతా 11 అంకెల విశిష్ట ఐడీ నమోదు చేసుకోవాలి

## -వ్యవసాయాధికారి బాలగంగాధర్‌రెడ్డి






వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త):

రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు వేంపల్లి మండలంలోని కత్తలూరు, తాళ్లపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి బాలగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బాలగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా 11 అంకెలతో కూడిన విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య (ఐడీ) నమోదు చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు ప్రయోజనాలు చేకూరాలంటే ఈ ఐడీ నంబర్ తప్పనిసరిగా పొందాలని తెలిపారు. అలాగే రైతులు తమ పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించిన సందర్భంగా పోషక లోపాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. మెగ్నీషియం లోప నివారణకు లీటరు నీటికి 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, జింక్ లోప నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.పత్తి పంట బెట్టకు గురైన సమయంలో 2 శాతం పొటాషియం నైట్రేట్, 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని తెలిపారు.రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని వ్యవసాయాధికారి సూచించారు. ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వల్పకాలిక వ్యవధి కలిగిన పంటలను సాగు చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెస్‌లో సత్తా చాటిన చైతన్య హైస్కూల్ విద్యార్థిని

## - రాష్ట్ర స్థాయి పోటీల్లో 5వ స్థానం సాధించిన తలారి తనుశ్రీ

వేంపల్లె ఆగస్టు 25 (కదిలించే వార్త): వేంపల్లె చైతన్య హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న తలారి తనుశ్రీ చెస్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించింది. గుంటూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో అండర్--16 బాలికల విభాగంలో తనుశ్రీ ఈ ఘనత సాధించింది.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో తనుశ్రీ తన ఆటతీరుతో ఆకట్టుకుంది. చిన్న వయసు నుంచే చెస్‌పై ఆసక్తి పెంచుకుని, నిరంతర సాధనతో రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించిన తనుశ్రీని చైతన్య హైస్కూల్ చైర్మన్ బి. చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే పాఠశాల లక్ష్యమని యాజమాన్యం పేర్కొంది. తనుశ్రీ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.



# కమల్ అమృత్ వాణి-238



ప్రశ్నేన వర్ధతే జ్ఞానం జిజ్ఞాసాయాం వికాసితా ।
న జిజ్ఞాసావిహీనస్య జ్ఞానమార్గః ప్రకాశతే ॥

తాత్పర్యం.

ప్రశ్నించే స్వభావం జ్ఞానానికి ద్వారం.తెలుసుకోవాలనే జిజ్ఞాస మనిషిని నిరంతరం నేర్చుకునేలా చేస్తుంది.

సందేహాలను అడగడం బలహీనత కాదు, అది జ్ఞానాన్వేషణకు గుర్తు.ప్రశ్నించే మనసు కొత్త విషయాలను అన్వేషిస్తుంది.జిజ్ఞాస ఉన్న విద్యార్థి ఎప్పటికీ ఎదుగుతూనే ఉంటాడు.తెలిసినదానితో సంతృప్తి చెందకుండా తెలియనిదాన్ని తెలుసుకోవాలి.

ప్రశ్నలు ఆలోచనకు పదును పెడతాయి.జిజ్ఞాసతో సాగిన ప్రయాణమే జ్ఞానోదయానికి దారి చూపుతుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# శ్రీ అంకాలమ్మ అమ్మవారి దేవస్థాన నిర్మాణానికి శంకుస్థాపన



కడప ఆగస్టు 25 కదిలించే వార్త

కడప జిల్లా అట్లూరు మండలం ఎస్. వెంకటాపురం రంగంపల్లి కాలనీలో శ్రీ అంకాలమ్మ అమ్మవారి దేవస్థాన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం దంపతుల చేతుల మీదుగా దేవస్థాన నిర్మాణానికి శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. వేద మంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.దేవస్థాన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా పూర్తవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి రంగంపల్లి గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చలవాది ముద్ద నరసింహులు, పాలెం గోపాలయ్య, శ్రీ అంకాలమ్మ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వాహకులు కోటపాటి నరసింహులు, పిట్టు బాలకృష్ణ, ఆలయ కాంట్రాక్టర్ పెద్దేటి చిన్నతో పాటు రంగంపల్లి గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా శ్రీ అంకాలమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణం జరగనుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కూటమి ప్రభుత్వంలో కుప్పకూలుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థ: ఆర్ఎస్‌యూ

కడప/రాజమహేంద్రవరం ఆగస్టు 25 కదిలించే వార్త

కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్ఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని లయన్స్ క్లబ్‌లో ఆర్ఎస్‌యూ ప్లీనరీ సమావేశాలు నిర్వహించారు. సమావేశానికి ముందు పుష్కర్ ఘాట్ నుంచి లయన్స్ క్లబ్ వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ర్యాలీ చేపట్టారు.సమావేశంలో ఆర్ఎస్‌యూ జాతీయ అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ నాయకులు నూర్ మహమ్మద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి తీవ్రంగా ఉందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు.

నియామక పరీక్షలు, నీట్ వంటి ప్రవేశ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై నిష్పక్షపాత విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో సంక్షేమ హాస్టల్ విద్యార్థి హర్షవర్ధన్ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆర్ఎస్‌యూ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర నాయకులు శ్రీధర్ నాయుడు, తొండంనాటి ప్రశాంత్, రఘురామిరెడ్డి, నరేందర్‌రెడ్డి, శాంతి, రాష్ట్ర కమిటీ సభ్యులు అవినాష్, కొండయ్య, కిరణ్, నరేష్‌నాయుడు, చందు, కళిందర్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.






## ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ( APBJA ):

# అనంతపురం జిల్లా శాఖ ఎన్నికలు. 2026- 27

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

ఎన్నికల ఫలితాలు

గౌరవ అధ్యక్షులు: శ్రీనివాసులు చీఎ

అధ్యక్షులు: బి మధుసూదన్ రెడ్డి హీూవ్ చీజుఔ,

ప్రధాన కార్యదర్శి: ఆర్కె సూర్య 6టీవీ,

కోశాధికారి: ఎన్ నరేష్ టీవీ9,

ఉపాధ్యక్షులు:

1. వి .రామమూర్తి టీవీ 8
2. సి అనిల్ కుమార్, × చీజుఔ
3. జి నాగరాజు 6 టీవీ,

ప్రచార కార్యదర్శి: ప్రతిమ ధర్మరాజు 99 టీవీ,

సహాయ కార్యదర్శి

1. ఎం.వి.రమేష్ దీ=ఖ అవషం
2. టి నరసింహ ఆంధ్రజ్యోతి ఏబీఎన్
3. ఎల్ జయకృష్ణ స్వతంత్ర టీవీ

కార్యవర్గ సభ్యులు:

1. ు చాంద్ బాష, 6 ుఎ,
2. ఱ చైతన్య, హీూవ్ చీజుఔ,
3. జ చెన్నారెడ్డి ఏపీ 27 న్యూస్
4. ఖ మోహన్ రెడ్డి,ుూ 39 ుఎ,
5. ఖ అమర్నాథ్ రెడ్డి, 10 ుఎ,
6. ఖ నాగేంద్ర, రిపబ్లిక్ స్టాస్ రిపోర్టర్,
7. వీ వన్నూర్ సాహెబ్, =ూజీ న్యూస్,
8. ు నరసింహులు, రిపబ్లిక్ పత్రిక.















































## అనంతపురం ఉమ్మడి సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రేపటి రామాంజనేయులకు మా వి. రామమూర్తి యొక్క శుభాకాంక్షలు



## విద్యార్థుల ప్రాణాలు గాలికి వదిలేసిన అధికారులు

### విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలం

### బీసీ హాస్టల్ లో పాము కాటు గురైన సుమన్ అనే విద్యార్థి పూర్తి బాధ్యత ప్రభుత్వందే

### సంక్షేమ హాస్టల్ లో స్థానికంగా నివాసం ఉండాలి SFI

### గుంతకల్లు బీసీ హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలి



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

గుంతకల్లు బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థి సుమన్ పాముకాటుకు గురికావడం జరిగింది విద్యార్థి సుమన్ గుంతకల్లు సన్ లైఫ్ హాస్పిటల్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ అనంతపురం నగర అధ్యక్షుడు భీమేష్ పరామర్శించడం జరిగింది ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ సమస్యలను ప్రభుత్వము ప్రభుత్వాధికారులు గాలికి వదిలేయడం జరిగింది దీనికి ప్రత్యేక నిదర్శనం గత రెండు రోజులు క్రితం సెట్టూరు ఎస్సీ హాస్టల్లో హర్షవర్ధన్ అనే విద్యార్థి గోడ కూలి మరణించడం జరిగింది మరొక విద్యార్థికి తీవ్రంగా గాయాలు పాలు కావడం జరిగింది ఘటన జరిగి 24 గంటలు సమయం ముగియకముందే జిల్లాలో మరొక ఘటన జరిగింది గుంతకల్లు బీసీ సంక్షేమ హాస్టల్లో డిగ్రీ చదువుతున్నటువంటి సుమన్ అనే విద్యార్థి బీసీ హాస్టల్లో పాము కాటు గురి కావడం జరిగింది ఇప్పటికే జిల్లాలో అనేక సంక్షేమ హాస్టల్స్ లో కనీసం మౌలిక వసతులు కరువైపోయాయి జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్ శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయి చాలా సంక్షేమ హాస్టల్స్ లో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్ కు కనీసం కాంపౌండ్ వాల్ రక్షణ కోసం కూడా కరువైపోయింది ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్ లో జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లో కనీసం తాగడానికి మంచినీరు కూడా లేవు చాలా సంక్షేమ హాస్టల్స్ లో ప్రభుత్వం అందజేసినటువంటి మినరల్ వాటర్ ప్లాంట్లను ఇప్పటివరకు ప్రారంభించలేదు బాత్రూం టాయిలెట్ సదుపాయాలు వాటికి సంబంధించిన డోర్లు లేవు ప్రతి రెండు నెలలకు ఒకసారి సంక్షేమ హాస్టల్స్ లో వైద్య పరీక్షలు నిర్వహించాలి కానీ ఈ నిబంధన ఏ సంక్షేమ హాస్టల్ లో పాటించడం లేదు సంక్షేమస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థులు అనేక సీజన్ వ్యాధులతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కొన్ని సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు పోస్టుకాహారం అందించకుండా విద్యార్థులు కడుపులు కొడుతున్నారు తక్షణమే జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి హాస్టల్లో ఉన్న సమస్యలపై పరిశీలన చేయాలని సమస్యలు పరిష్కారం చేయాలని సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్,భీమేష్,చిన్న, సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ. ఏం.ఏ.ఆనంద్ కుమార్ ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన



అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 25 :

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ. ఏం.ఏ.ఆనంద్ కుమార్ ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ రిజిస్ట్రార్, యూనివర్సిటీ బి. సి. ఉద్యోగ సంఘం అధ్యక్షులు మల్కారి ఆలూరు లక్ష్మణ రావు 5 రోజుల క్రితం అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో యూనివర్సిటీ బి. సి. ఉద్యోగ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి రాగే ఉమాశంకర్, యూనివర్సిటీ ఉద్యోగ సంఘం గౌరవ సభ్యులు యు. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామపంచాయతీలో

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమంలో చంద్ర సాయి నగర్ లో కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడం జరిగింది.



# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా క్రికెట్, ముగ్గుల పోటీలు పోస్టర్ విడుదల

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

అనంతపురం: శ్రీకృష్ణాష్టమి జయంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్, ముగ్గుల పోటీలు, ఇతర క్రీడా మరియు సాంస్కృతిక పోటీలకు సంబంధించిన పోస్టర్లను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతికుమార్ గారు మరియు రిజిస్టర్ డా జు రమేష్ బాబు గారు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ జయంతి కమిటీ చైర్మన్ జైపాల్ యాదవ్ సభ్యులు సురేష్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు ఆగస్టు 26వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన క్రీడాకారులు కింది నంబర్లకు ఫోన్ చేసి తమ జట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

క్రికెట్ రిజిస్ట్రేషన్ కోసం:
సురేష్ -- 9440184049
నవీన్ యాదవ్ -- 7330880157
భరత్ -- 9182009316
పవన్ కుమార్ -- 8125769969

క్రికెట్‌తో పాటు ముగ్గుల పోటీలు, ఇతర పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.



పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కృష్ణాష్టమి రోజున ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ పార్టిసిపెంట్ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. పోస్టర్ల విడుదల కార్యక్రమంలో జైపాల్ యాదవ్, సురేష్, నవీన్, భరత్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు, మహిళలు, విశ్వవిద్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రభుత్వ హాస్టళ్లలో వసతులు లేక విద్యార్థుల ప్రాణాలు బలి....

# బెల్ట్ షాపులతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రోజుకు లక్షల అక్రమార్జన

### - నీటి కొరతతో బహిర్భూమికి వెళ్తూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న విద్యార్థులు..

### క్షేత్రస్థాయి సమస్యలను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

### మీడియా సమావేశంలో అడ్రస్ చేయాలని విజ్ఞప్తి

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కరువై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న దారుణ పరిస్థితులను, నియోజకవర్గంలో వెలిసిన అక్రమ మద్యం బెల్ట్ షాపుల ద్వారా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అక్రమ వసూళ్లపై వ్యవహారాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తీసుకెళ్లారు. ఈ తీవ్రమైన సమస్యలను మీడియా సమావేశం (ప్రెస్ మీట్) ద్వారా ప్రజల ముందుకు, ప్రభుత్వం ముందుకు బలంగా తీసుకెళ్లాలని వైఎస్ జగన్ ను ఆయన కోరారు. తద్వారా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల ప్రాణాలను కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు.

### సానుకూలంగా స్పందించిన వైఎస్ జగన్

మాజీ ఎంపీ తలారి రంగయ్య వివరించిన వివరాలపై వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల మరణాలు, హాస్టళ్ల దుస్థితిపై, బెల్ట్ షాపుల్లో అక్రమ అదనపు వసూళ్లపై తక్షణమే పూర్తి స్థాయి డేటా (సమాచారం) సేకరించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. పూర్తి సమాచారం అందిన వెంటనే, ప్రెస్ మీట్ పెట్టి ఈ సమస్యలపై మాట్లాడతానని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తలారి రంగయ్యకు జగన్ హామీ ఇచ్చారు.

### కళ్యాణదుర్గంలో బెల్ట్ షాపుల విజృంభణ

హాస్టల్ సమస్యలతో పాటు తన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నడుస్తున్న బెల్ట్ షాపుల ద్వారా అక్రమ వసూళ్లతో ఎమ్మెల్యే సురేంద్రబాబు రోజుకు లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని తలారి రంగయ్య ఈ సందర్భంగా అధినేత దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో వసతులు మెరుగుపరచకపోతే వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు



# రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

### రూ.10వేల కోట్ల పెట్టుబడి, 1,325 మెగావాట్ల సామర్థ్యం

### 4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ

### సుజ్లాన్ 144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్







రాయదుర్గం, కదిలించే వార్త, ఆగస్టు 25 : రాయదుర్గం: పవన విద్యుత్ రంగంలో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి. అనంతపురం జిల్లా రాయ దుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామం వద్ద సుజ్లాన్ 1,325 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయా పవన విద్యుత్ ప్రాజెక్టులు రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో నెలకొల్పనున్నారు. ఇందులో భాగంగా సుజ్లాన్ నా144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటుచేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముందుగా కణేకల్లు మండలం హులికెరకు చేరుకున్న మంత్రి లోకేష్ కు సుజ్లాన్ కంపెనీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సుజ్లాన్ 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపనతో పాటు సుజ్లాన్ నా144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఏవీని మంత్రి వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించారు. సుజ్లాన్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విండ్ టర్బైన్ పై సంతకం చేశారు. సుజ్లాన్ సంస్థ ప్రస్తుతం 1,700కు పైగా మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా అవతరించింది. 2030 నాటికి 5వేల మెగావాట్ల అదనపు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపన లక్ష్యంగా సుజ్లాన్ సంస్థ ప్రణాళికలు రూపొందించి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్ రంజిత్ సిన్హ్ అభయ్ సిన్హ్ పర్మార్, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.కమలాకర బాబు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.









# శాంతియుత వాతావరణ పరిరక్షణే ధ్యేయం ... పోలీసుల విస్తృత తనిఖీలు, అవగాహన సదస్సులు

### జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS* ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు, అవగాహనలు



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 25 :

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, ఖూా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు మంగళవారం పలు విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు.రానున్న మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మత పెద్దలు, స్థానిక ప్రముఖులతో పోలీసులు ప్రత్యేక శాంతి సమావేశాలు ఏర్పాటు చేశారు. పండుగను అత్యంత ఉత్సాహంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఊరేగింపులు, వేడుకల సమయంలో పోలీసు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.



#### వాహనాల విస్తృత తనిఖీలు

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులపై పోలీసులు పగలు, రాత్రి వేళల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలు, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. హెల్మెట్, సీటు బెల్టు లేని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, జరిమానాలు విధించారు.

#### గ్రామీణ ప్రాంతాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్

గ్రామీణ ప్రాంత ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు 'స్ట్రీట్ కార్నర్' సమావేశాలు నిర్వహించారు. సైబర్ నేరాలు, గంజాయి/మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, మహిళల రక్షణ కోసం ప్రవేశపెట్టిన యాప్‌ల వినియోగంపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే '112' నంబర్‌కు గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని అధికారులు స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదాల్లో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం

### రూ.10లక్షల ఇన్సూరెన్స్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### పాపంపల్లి గ్రామానికి చెందిన మానసకు రూ.7.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 25 :రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రూ.10లక్షల ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు. రాప్తాడు మండలం, బండమీదపల్లి గ్రామానికి చెందిన అంకె భాస్కరప్ప, అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామానికి చెందిన దాసరి రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో మరణించారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ పత్రం పార్టీ కార్యాలయం నుంచి వచ్చింది. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రమాద బీమా పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మండలాల టిడిపి నాయకులు, బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఆత్మకూరు మండలం ముట్టాల పంచాయతీ పాపంపల్లి గ్రామానికి చెందిన చవ్వా మానసకి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన మానస ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు పొందారు. భారీగా డబ్బు ఖర్చు కావడంతో ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి విషయాన్ని తీసుకొచ్చారు. దీంతో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడి 7లక్షల 50వేల రూపాయలు మంజూరయ్యేలా చూశారు. మానసకు తన క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండల నాయకులతో కలిసి రూ.7.50లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. మానస ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎప్పుడు ముందుంటారని అన్నారు. పార్టీ కోసం కష్టపడే ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా.. ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదని కేవలం 100 రూపాయలతో ఐదు లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. దీని ద్వారా ఎంతోమంది కార్యకర్తల కుటుంబాలకు న్యాయం జరుగుతోందని అన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో ఉదారంగా స్పందిస్తున్నారని.. కొందరు ప్రైవేటు ఆసుపత్రిల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే ఆయన సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారని వివరించారు.



# రాప్తాడు మండలానికి మరో విద్యుత్ సబ్ స్టేషన్

### హర్షం వ్యక్తం చేసిన బండమీదపల్లి గ్రామస్తులు

### ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు

### ఇప్పటికే 5సబ్ స్టేషన్లు నియోజకవర్గానికి వచ్చాయన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

రాప్తాడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తీర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 5విద్యుత్ సబ్ స్టేషన్లను తీసుకురాగా... తాజాగా రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో బండమీదపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేశారు. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని... సబ్ స్టేషన్ రావడం వలన చాలావరకు అ సమస్యలు తీరుతాయని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే గ్రామాల్లో కూడా మెరుగైన విద్యుత్ సరఫరా కోసం కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు పెద్ద ఎత్తున నియోజకవర్గానికి తీసుకొస్తున్నట్లు ఆమె చెప్పారు. త్వరలోనే 3కోట్ల రూపాయలతో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు.



# అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.4.53లక్షల సాయం

మృతుని భార్యకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 25 :

అనారోగ్యంతో మరణించిన వ్యక్తి కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని 37వ డివిజన్ కు చెందిన శ్రీధర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. లక్షలకు లక్షలు ఖర్చు పెట్టినప్పటికీ ఆయన మరణించాడు. స్థానిక టీడీపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించారు. దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి.. మృతుని కుటుంబానికి రూ.4.53లక్షలు వచ్చేలా చేశారు. ఈ చెక్కును మృతుడు శ్రీధర్ భార్య అరుణకుమారికి అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఈ చెక్కును అందుకున్న అరుణకుమారి ఎమ్మెల్యే దగ్గుపాటికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదల వైద్య విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంత ఖర్చు అయినప్పటికీ సాయం చేస్తున్నారని.. ఇప్పటికే అర్బన్ నియోజకవర్గంలో 7కోట్లకుపైగా సాయం చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ దాదా ఖలందర్, కోనంకి భక్తవత్సలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం యువతకు ఉద్యోగాల పండుగ... సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా

### ఆగస్టు 28న జరగాల్సిన మెగా జాబ్ మేళా సెప్టెంబర్ 8కు వాయిదా

### 100కు పైగా ప్రముఖ జాతీయ కంపెనీలతో భారీ స్థాయిలో జాబ్ మేళా

### మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో నిరుద్యోగ యువతకు అపూర్వ అవకాశం -- హరీష్ బాబు





ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 25:-- ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా తేదీలో మార్పు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ముందుగా ఆగస్టు 28వ తేదీన నిర్వహించాల్సిన ఈ మెగా జాబ్ మేళాను సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సంస్కృతి సేవా సమితి సహకారంతో నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళా ధర్మవరం యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందించే వేదికగా నిలవనుందని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం ప్రాంతానికి చెందిన అనేక మంది యువత విద్యార్హతలు పూర్తి చేసుకున్నప్పటికీ, సరైన ఉద్యోగ అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రముఖ కంపెనీలను ధర్మవరం గడ్డపైకి తీసుకువచ్చి, యువతకు ఒకే వేదికపై అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

#### -100కు పైగా ప్రముఖ కంపెనీలతో ఉద్యోగ అవకాశాలు....

ఈ మెగా జాబ్ మేళాలో 100కు పైగా ప్రముఖ జాతీయ కంపెనీలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని హరీష్ బాబు తెలిపారు. వివిధ రంగాల్లోని కంపెనీలు తమకు అవసరమైన సిబ్బంది ఎంపిక కోసం అభ్యర్థులకు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగం కోసం యువత కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా... కంపెనీలనే ధర్మవరం యువత వద్దకు తీసుకురావడం ఈ మెగా జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంతో పాటు సమీప ప్రాంతాల నుంచి అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు.

#### 10వ తరగతి నుంచి పీజీ వరకు అర్హత....

ఈ మెగా జాబ్ మేళాకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల విద్యార్హతలు, అనుభవం మరియు కంపెనీల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, వివిధ ఉద్యోగాలకు వేతనాలు కూడా ఆయా సంస్థలు, ఉద్యోగ స్వభావాన్ని బట్టి ఉంటాయని తెలిపారు.

#### -సెప్టెంబర్ 8న ఉదయం 9 గంటలకు ప్రారంభం....

సెప్టెంబర్ 8వ తేదీన ఉదయం 9 గంటలకు ధర్మవరం--బత్తలపల్లి రోడ్డులోని జబీదీ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హరీష్ బాబు వెల్లడించారు. అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అవసరమైన ఇతర పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు.

#### యువత ఈ అవకాశాన్ని వదులుకోవద్దు....

ధర్మవరం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ప్రత్యేక దృష్టి సారించారు. చదువుకున్న ప్రతి యువకుడు, యువతి తమ నైపుణ్యానికి తగిన ఉద్యోగాన్ని సాధించాలన్నదే ఆయన ఆకాంక్ష. అందుకే ప్రముఖ కంపెనీలను ధర్మవరం వరకు తీసుకువచ్చి ఇంత పెద్ద స్థాయిలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాం. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఆగస్టు 28న జరగాల్సిన జాబ్ మేళా ఇప్పుడు సెప్టెంబర్ 8వ తేదీకి వాయిదా పడింది. తేదీ మార్పును అభ్యర్థులందరూ గమనించి, కొత్త తేదీ ప్రకారం ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని జాబ్ మేళాకు హాజరుకావాలి. ఒక్క అవకాశం కూడా వృథా కాకుండా ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. ధర్మవరం యువత భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతాయని హరీష్ బాబు తెలిపారు.

#### రిజిస్ట్రేషన్ తప్పనిసరి....

ఆసక్తి కలిగిన అభ్యర్థులు నైపుణ్యం (ఛీఱఅజూబఅఋఎ) పోర్టల్ ద్వారా లేదా పోస్టర్‌లో అందించిన ఞ= కోడ్‌ను స్కాన్ చేసి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అధికారిక పోర్టల్‌లోనూ జాబ్ ఫెయిర్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ సౌకర్యం అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు సంప్రదించండి: 8688466361, 9390176421, 9966682246, ధర్మవరం యువతకు ఇదొక సువర్ణావకాశం... ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, అవకాశాన్ని అందిపుచ్చుకుని తమ జీవితాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ఇన్‌చార్జ్ హరీష్ బాబు కోరారు.




Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710